అండగా వుంటా అధైర్య పడవద్దు :పులివర్తి నాని



విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :చంద్రగిరి నియోజకవర్గ ప్రజలందరికి అండగా ఉంటానని ఎవరూ అధైర్యపడొద్దని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని అన్నారు. తిరుపతి రూరల్ మండలం, చెర్లోపల్లి పంచాయితీ, ఎస్సీ కాలనీలో జరిగిన "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" 26వ రోజు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు పులివర్తి నాని గారికి బ్రహ్మరథం పట్టారు. నాని గారు సమస్యలు సేకరిస్తూ భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. ఫించన్లు, రేషన్ కార్డు, ఇళ్ళ పట్టాల బాధితులు తమ సమస్యలు పులివర్తి నాని దృష్టికి తీసుకొచ్చారు. చిన్న చిన్న కారణాలతో వైసీపీ నాయకులు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫించన్లు రెట్టింపు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని పులివర్తి నాని గుర్తు చేశారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా చెప్పుకునేందుకు తన ఇంటి ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. చంద్రగిరి నియోజకవర్గ సమస్యలపై తనకు సమగ్రమైన అవగాహన ఉందని, తాను గెలిస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నీతి, నిజాయితీలకు కట్టుబడి, ప్రజాసమస్యలపై చిత్తశుద్ధితో పనిచేయడం, ప్రజలకు అండగా నిలవడం నా ముందున్న కర్తవ్యం అన్నారు.

అన్ని సమస్యల పరిష్కారం టీడీపీతోనే సాధ్యం

బడుగు, బలహీన వర్గాల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని పులివర్తి నాని అన్నారు. జగన్ ప్రభుత్వం ఎన్నికల ముందు అబద్దపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలను, లబ్ధిదారులను తగ్గించే ప్రయత్నం చేయడంతో పేద, బడుగు, బలహీన వర్గాల వారు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలకు వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. టీడీపీ హయాంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు, రేషన్‌కార్డులు, పక్కాగృహాలు మంజూరు చేయడమే కాకుండా అన్ని వార్డులలో సిమెంటు రోడ్లు వేసి తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పేదలకు సంక్షేమం, ఆర్థిక భరోసా అందాలంటే టీడీపీతోనే సాధ్యమని, రాబోయే ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఇంటికి పంపి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

గ్రూప్ 2 అభ్యర్థులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతిలో ఉచిత గ్రూప్ 2 అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా సిలబస్ ను తయారుచేసింది. పోటీ పరీక్షలు నిపుణులు కృష్ణ గుంటూరు జిల్లాల శాసనమండలి సభ్యులు కేఎస్ లక్ష్మణ్ రావు గారు నేతృత్వంలో ఈ అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతున్నది . ఈ సదస్సుకు సంబంధించి ఈరోజు పురంధ్రీశ్వరి కాంప్లెక్స్ శ్రీవిద్య ఐఏఎస్ అకాడమీ హాల్లో గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ సదస్సు నిర్వహణ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ, శ్రీవిద్య ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో జరుగుతున్నది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయచంద్ర జిల్లా కార్యదర్శి కే సుమన్ చరణ్ ఐఏఎస్ శ్రీవిద్య ఐఏఎస్ అకాడమీ ఏవో వినోద్ గ్రూప్ 2 అభ్యర్థులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ ఈ సదస్సు గ్రూప్ టు పరీక్ష రాయబోయే విద్యార్థులందరికీ బాగా ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం సిలబస్ లో అనేక మార్పులను తీసుకొచ్చింది దానిపైన చాలామందికి అవగాహన లేకపోవడం జరుగుతున్నది. అలాంటి వారందరికీ ఇది చాలా ఉపయోగపడుతుంది. ఆధునిక భారతదేశంఅనే 100పేజీ ల పుస్తకాన్ని ఉచితంగా ఇవ్వడం జరుగుతున్నది. ఇతర వివరాల కొరకు ఈ క్రింది నెంబర్లను7674819159, 9491311169,9494891414, సంప్రదించగలరని కోరుతున్నాము.స్థలం: శ్రీ విద్యా అకాడమీ పురందేశ్వరి కాంప్లెక్స్ తేదీ :14 5 2023 సమయం: సాయంత్రం మూడు గంటల నుండి ప్రారంభమవుతుంది.

సత్యవేడులో ముగిసిన గంగ జాతర

గంగమ్మకు మొక్కులు తీర్చుకున్న భక్తులు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు పట్టణంలో రెండు రోజులు పాటు కొనసాగిన గంగ జాతర గురువారం రాత్రితో ముగిసింది. బుధవారం రాత్రి అంతా పట్టణ పురవీధుల్లో ఊరేగుతో భక్తులకు దర్శన భాగ్యం కలిగించిన గంగమ్మ గురువారం ఉదయం గాంధీ రోడ్లోనే గంగమిట్ట వద్ద అమ్మవారు కొలువుతీరారు. దీంతో వందలాది మంది భక్తులు గంగమిట్ట వద్ద అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.దీంతోపాటు పలువురు భక్తులు నిష్టగా వేపసరాలు తొడుక్కొని గంగమ్మకు మొక్కులు తీర్చుకున్నారు.గురువారం ఉదయం ప్రారంభమైన గంగమ్మ దర్శనాలు రాత్రి 10:00 వరకు కొనసాగింది.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకున్నారు. స్థానిక సీఐ శివకుమార్ రెడ్డి సూచన మేరకు ఎస్ఐ పురుషోత్తం రెడ్డి గంగమ్మ కొలువు తేరే గంగమ్మ మిట్ట వద్ద పటిష్టమైన పోలీసు బద్దబస్తు ఏర్పాటు చేయడంతో ప్రశాంత వాతావరణంలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.సాధారణ భక్తులకు,వేపసరాలతో మొక్కులు తీర్చుకునే భక్తులకు వేరువేరుగా క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూజలు చేశారు.గంగ జాతర నేపథ్యంలో పలు సేవా స్వచ్ఛంద సంస్థలు భక్తులకు అవసరమైన తాగునీరు, మజ్జిగ,ఇతర పానీయాలను ఉచితంగా పంపిణీ చేశారు.ఇందులో భాగంగానే మండల ముదిరాజ్ సేవా సంఘం ఆధ్వర్యంలో దాదాపు 1000 మందికి అన్నదానం చేశారు.గంగమ్మ వేడుకలను పురస్కరించుకొని పలువురు ప్రదర్శించిన విభిన్న వేషధారణలు భక్తులను ఆకట్టుకున్నాయి.కాకా గంగ జాతర సందర్భంగా గురువారం స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం,ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి,జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి, సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి తదితరులు గంగమ్మను దర్శించుకుని పూజలు చేశారు.తదనంతరం రాత్రి పదిన్నర సమయంలో అన్నంతో కుంభం వేసి విశేష పూజలు నిర్వహించారు.తదుపరి శుక్రవారం మూడు గంటల సమయంలో జాతర నిర్వాహక కమిటీ సభ్యులు లాయర్ గోపీనాథ్,సోమసుందరం శెట్టి,ప్రసాద్,విజయ్ నాయుడు,మురళి తదితరులు ఆధ్వర్యంలో గంగమిట్ట నుంచి మంగళ వాయిద్యాలు నడుమ అమ్మవారిని ఊరేగింపుగా గంగ వద్దకు తీసుకెళ్లారు. అక్కడ అమ్మవారికి తొడిగిన ఆభరణాలు,పూలఅలంకరణను తొలగించిన అనంతరం అమ్మవారి ప్రతిమను జలంలో కలిపేయడంతో గంగమ్మ జాతర ముగిసింది.

జనుముతో సాగు పంటకు శక్తి -పంటలకు పెట్టుబడి లేదు

లాభాలు మాత్రం సూపర్-వరి పంటకు ముందు జనుము సాగు

విశాలాంధ్ర - బాలాయపల్లి : సాధారణంగా ఖరీఫ్ వరి పంటకు ముందు జను ము విత్తనాలు చల్లి ఏపుగా ఎదిగిన తర్వాత దానిని దమ్ములో దున్నుతారు. దీని వల్ల వరి పొలం సారవంతమై అధిక దిగుబడులు రావడా నికి ఈ జనుము ఎంతో ఉపయోగపడుతుంది.తక్కువ ఖర్చుతో రైతులకు లాభాలను ఇచ్చే పంట జనుము.మండలంలోని రైతులు జనుమును సాగు చేపట్టితే. సాధారణంగా ఖరీఫ్ వరి పంటకు ముందు జనుము విత్తనాలు చల్లి ఏపుగా ఎదిగిన తర్వాత దానిని దమ్ములో దున్నుతారు. దీని వల్ల వరి పొలం సారవంతమై అధిక దిగుబడులు రావడానికి ఈ జనుము ఎంతో ఉపయోగప డుతుంది. తక్కువ ఖర్చు...లాభాలు అధికం :-మిరప లాంటి పంటలకు వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి నష్టాలను చవిచూసి విసుగు చెందిన రైతులు.. పంటమార్పిడి వైపు దృష్టి సారించారు. తక్కువ ఖర్చుతో.. చీడపీడల బాధ లేకుండా లాభాలను తీసుకొచ్చే జనుము సాగు చేస్తున్నారు.రైతులు.జనుమును సాగుచేయిస్తు న్నారు. ప్రస్తుతం జనము పూత, కాయ దశలో ఉంది. ఎటువంటి పెట్టుబడి లేకుండా పురుగుల మందు బాధ పెద్దగా లేకుండా ఈ పంట పండుతుంది.

రసాయనిక ఎరువులు సమస్యలు అధికం

సేద్యంలో రైతు పూర్తిగా రసాయనిక ఎరువుల పైనే ఆధారపడటం వల్ల సాగులో అనేక సమ స్యలు ఎదుర్కోవాల్సి వస్తోంది. సేంద్రీయ ఎరువు లు వాడక పోవటం వల్ల భూసారం తగ్గి , దిగుబడు లు గణనీయంగా పడిపోతున్నాయి. పెట్టుబడి భారం పెరుగుతోంది.ఈసమస్యలను అధిగ మించడానికి ప్రత్యామ్నాయంగా పచ్చిరొట్ట పైర్లను ప్రోత్సహిస్తోంది.పోషకాలు అధికం ...శిరిష బాలాయపల్లి వ్యవసాయ శాఖ అధికారిణి :-పచ్చ రొట్టె విత్తనాలు (జనుము) సాగు చేయడం తో రసాయనక ఎరువులువాడకం తగ్గుతుంది. ఇక పోషకాలు అధికంగా పెరగడంతో పంటకు పెట్టుబడి తగ్గుతుందదు.

13 నుండి శ్రీ రామ రక్షా కుటీరంలో హనుమత్ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రెండో పట్టణంలోని మాలవ్య నగర్ శ్రీరామ రక్ష కుటీరంలో 53వ హనుమ జయంతి ఉత్సవములు ఈనెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఎల్లాప్రగడ చిట్టిబాబు, పవన్ కుమార్, గురు గుహ, శ్యామసుందర్ రాజులు తెలిపారు. గురువారం శ్రీరామ రక్షా కుటీరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీ శనివారం ఉదయం 6 గంటలకు కలశ స్థాపన, గోపూజ, శ్రీరామరక్ష దంపతుల, గురుదేవుల మాతా పితరుల సుమంగళ పూజలు, సాయంత్రం 6 గంటలకు విష్ణు సహస్రనామ పారాయణం అనంతరం సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే 14వ తేదీ ఆదివారం హనుమ జయంతి పర్వదిన సందర్భంగా ఉదయం 8 గంటలకు అష్టోత్తర శత సహస్ర నాగవల్లిదల సామూహికార్చనలు, సాయంత్రం 6 గంటలకు విష్ణు సహస్రనామ పారాయణం శ్రీరామ పట్టాభిషేకం పుష్పయాగం నిర్వహిస్తామన్నారు. అలాగే 15వ తేదీ సోమవారం ఉదయం 8 గంటలకు సువర్చల ఆంజనేయ స్వామి కళ్యాణం అనంతరం పూర్ణాహుతి కలసోద్వాసన, సాయంత్రం ఏడు గంటలకు జీకే గురు గుహ ఆధ్వర్యంలో సాయి నృత్య బృందం అకాడమీ నృత్య ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. . ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. 14న జరగనున్న సామూహిక నాగవల్లి దళార్చనలో పాల్గొనదలచిన భక్తులు ఈ నెల 12వ తేదీలోగా ప్రత్యేక రుసుము చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. పూజకు అవసరమైన సామాగ్రి స్వామి వారి చిత్రపటాన్ని భక్తులకు అందిస్తామన్నారు.

సిలికా గనుల పరిశీలించిన ఆర్డీవో

విశాలాంధ్ర-చిల్లకూరు: ఎట్టకేలకు, చిట్టచివరకు గూడూరు డివిజన్ లోని సిలికామైన్ల విషయం లో అదికారులు తొలి అడుగు గురువారం వేయడం జరిగింది. ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గత నాలుగు సంవత్సరాలుగా పేదలకు సంక్షేమ పథకాలు రూపొందించడం అమలు చేయడం నేరుగా, దళారులు, బడా నాయకులు, చోటా నాయకులు మాత్రమే కాదు మరొకరు వేలు పెట్టడానికి ఏ మాత్రం అవకాశం లేకుండా, పేద, బడుగు బలహీన వర్గాలకు సేవలు అందించడమే ధ్యేయంగా ముందుకు పోతున్నారు. చిల్లకూరు, కోట మండలాల పరిదిలోని సిలికామైన్ల విషయం ముఖ్య మంత్రి దృష్టికి పోయినట్టు కనపడలేదు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో అంతా బాగుంది, జగన్ అన్నకు తిరుగులేదు అన్న ఒక సందేశం తో పలువురు అసలు విషయం అధినేత కు చేరకుండా, చాపకింద నీరులాగా , తమ ఎజెండా అమలు చేసుకుంటూ ముందుకు పోతున్నారు అనేది బహిరంగ రహస్యం అయినా అధినాయకుడికి ఏదీ చేరనివ్వడం లేదనేది సగటు సామాన్యడి బాధ ఆవేదన అన్నది జగన్ అభిమానులలో, శ్రేయోభిలాషులలో బలంగా ఉందనేది అక్షర సత్యం. వర్తమాన రాజకీయాలలో రాష్ట్రం విడిపోయిన తర్వాత, అప్పులో, గ్రాంట్లు, సర్దుబాట్లు మరేదైనా నిధులు వరదను పారిస్తున్నది ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రమే. ఇక ప్రస్తుతానికి వస్తే, ఆర్డీవో కిరణ్ కుమార్ ఈరోజు పోలీసులు, మైనింగ్ భాధ్యులతో తీర ప్రాంతంలో ని చింతవరం, బల్లవోలు, వేళ్ళపాళెం గ్రామ మైన్ల పరిశీలన , రికార్డులు తనిఖీల తో పాటు మూలాలలోకి వెళ్ళడం అంటూ జరిగితే, గూడూరు నియోజకవర్గంలో, డివిజన్ లో నాయకులు ఆయారాం , గయారాంలు గా ఎందుకు మారిపోయారు. అసలు సమస్యకు పరిష్కారం కనిపించడమే కాదు.జగన్మోహన్ రెడ్డి పరిపాలన లో సామాన్యులకు చేరువ అవ్వడం జరుగుతుంది. మళ్లీ అదికారం జగన్‌దే. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. బీహార్ లోని బొగ్గు గనుల అక్రమ వ్యాపారం గురించి ఒక పేరు ఉండేది , ఒకప్పుడు బహుశా అది సూరజ్ భాను సింగ్ అనుకుంటా ఇక్కడ చాలా మంది సూరజ్ భాన్లు ఉన్నారు. కాకపోతే కొంచెం పరిశీలించి చూడాలి అంతే.

చెల్లెమ్మ జగనన్న అండ మీకు ఉంటుందమ్మా :ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి తమను ఆదరించాలని అక్క చెల్లెమ్మలకు అండగా జగనన్న పాలన కొనసాగుతుందని శాసనసభ్యులు ఎమ్మెల్యే కిలివేలు సంజీవయ్య అంజూరు రమాదేవి తో తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పట్టణ పరిధిలోని బాపూజీ వీధి పార్క్ వీధి సచివాలయ పరిధిలో వైస్ చైర్మన్ చిన్ని సత్యనారాయణ గుప్త ఆధ్వర్యంలో గురువారం ఆయన పర్యటించారు.స్థానిక బస్టాండ్ సమీపంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నుండి ప్రారంభమైన కార్యక్రమం లో భారీ బాణసంచా వేడుకలతో గజ పూలమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ సూళ్లూరుపేట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం చరిత్రలో నిలిచిపోయేలా సుమారు కోట్ల రూపాయల వ్యయంతో ప్రధాన వీధులలో మురుగునీటి కాలువలు ఇరువైపులా విద్యుత్ స్తంభాల ఏర్పాట్లు నాణ్యత కూడిన సిమెంట్ రోడ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణ అభివృద్ధి తో పాటు ఇంటింటా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని పేద బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా జగనన్న పాలనలో సంక్షేమ ఫలాలు చేరుతున్నాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో అడుగడుగున పూల వర్షం తో పాటు శాలువాలతో సత్కారం హారతుల తో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిశెట్టి నరేంద్ర కుమార్, మున్సిపల్ అధికారులు గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిద్దేశ్వరం జల జాగరణ దీక్షను విజయవంతం చేయండి:మాగంటి గోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి: పాలకుల నిర్లక్ష్యంతో, ప్రతిపక్ష పార్టీల నిరాదరణతో "వెనుక పడవేయబడిన" రాయలసీమ సమాజం, సిద్దేశ్వరం ఉద్యమ స్పూర్తితో గొంతు సవరించుకుంటూ అనేక హక్కుల సాధన దిశగా గత ఏడు సంవత్సరాలుగా ముందుకు నడుస్తున్నదని రాయలసీమ సాగునీటి సాధన సమితి తిరుపతి జిల్లా కన్వనర్ మాగంటి గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.గురువారం తిరుపతిలో స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మే 31 న జరిగే సిద్దేశ్వరం జల జాగరణ దీక్ష కు సంబంధించి కరపత్రాలను ఈ సందర్భంగా ఆయన విడుదల చేసారు.అనంతరం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ...రాయలసీమ ఉద్యమ చరిత్రలో మే 31, 2016 న నిర్వహించిన సిద్దేశ్వరం అలుగు సాధన ఉద్యమం చారిత్రాత్మకమైనదని,ఏ రాజకీయ పార్టీ అండా దండా లేకుండా 30 వేల మందికి పైగా రాయలసీమ ప్రజానీకం స్వచ్ఛందంగా, తమ వాహనాలతో, తమ ఆహారంతో, తమ నీటితో సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారని ఆయన అన్నారు. ఈ సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన కార్యక్రమం రాయలసీమలో ఉద్యమ స్పూర్తిని నింపిందని పేర్కొన్నారు.అన్ని ప్రాంతాల సమానాభివృద్ధి సాధించడంలో ప్రజాస్వామ్య దేశంలో రాజకీయ పార్టీలది అత్యంత కీలకమైన పాత్ర అనీ, కానీ ఎందుకో ఏ భావజాలానికి లోనయ్యో ఏ శక్తులకు వశమయ్యో రాజకీయ పార్టీలన్నీ రాయలసీమ అంశాలను తమ అజెండాగా చేర్చుకోవడానికి వెనకంజ వేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దశలో రాయలసీమ అభివృద్ధికి కీలకమైన అంశాలను కూడా రాజకీయ పార్టీలు తమ అజెండాలో చేర్చుకునేలాగా ఒత్తిడి పెంచే కార్యక్రమాలతో యావత్తు రాయలసీమ సమాజం ముందుకు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆ దిశగా అడుగులు వేస్తూనే మనకు స్పూర్తినిచ్చిన సిద్దేశ్వరం ప్రజా శంకుస్థాపన ఏడవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించి రాజకీయ పార్టీలన్ని సహకరించేలాగా ఒత్తిడి పెంచుదాం అని ఆయన అన్నారు.అనేక పాలన అనుమతులను సాధించినా, వాటి అమలు దిశగా రాయలసీమ సమాజం పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆ దిశగా మే 31 న సిద్దేశ్వరం జల జాగరణ దీక్ష ను రాయలసీమ సాగునీటి సాధన సమితి మరియు రాయలసీమ ప్రజా సంఘాల సమన్వయ వేదిక ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు.మే 31 సాయంత్రం 6 గంటల నుండి జూన్ 1, 2023 ఉదయం 10 గంటల వరకు సంగమేశ్వరం, కొత్తపల్లి మండలం, నంద్యాల జిల్లాలో చేస్తున్న "సిద్దేశ్వరం జల జాగరణ దీక్ష"లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని గోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఊహకు అందనంత ఎత్తులో గంగమ్మ జాతర:కరుణాకర్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతర లో భాగంగా తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ హరిత తమ కుటుంబ సభ్యులుతో కలసి, ఊరేగింపు గా విచ్చేసి గంగమ్మ తల్లికి సారె సమర్పించడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు.గురువారం ఉదయం నగర పాలక సంస్థ కమిషనర్ తన కుటుంబ సభ్యులతో కలసి గంగ జాతరలో భాగంగా శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లికి సారె సమర్పించింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగమ్మ ఆలయం వద్ద మీడియా తో మాట్లాడుతూ తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతర ఊహకు అందని విధంగా గంగమ్మ జాతర జరుగుతోందని సంతోషాన్ని వ్యక్తపరిచారు. తిరుమల లో జరిగే శ్రీ వారి బ్రహ్మోత్సవాల తరహాలో గంగమ్మ జాతర మహాద్భుతంగా జరుగుతుందని పునరుద్ఘాటించారు. పెద్ద ఎత్తున వేషధారణలతో విచ్చేస్తూ అమ్మవారిని దర్శించుకుంటూ తమ భక్తిప్రపత్తులు చాటుతున్నారుని వివరించారు. అందుకే ఈ విషయంలో మాకు చాలా సంతృప్తికరంగా ఉందన్నారు. ప్రాచీన కలలు కనుమారుగున పడుతున్న సందర్భలో గంగమ్మ జాతర లో బాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు 9 రోజుల పాటు రాత్రి సమయం నందు గంగమ్మ ఆలయ నిర్వహకులు నిర్వహించడం జరుగుతుందనితెలిపారు. ఈ కార్యక్రమం లో నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ అభినయా రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేద్దాం -క్రికెట్ టోర్నమెంట్ ను విజయవంతం చేద్దాం

- టోర్నమెంట్ ప్రారంభానికి ప్రతి ఒక్కరు హాజరవ్వాలి - 14నుంచి వెయ్యి క్రికెట్ టీములతో మెగా టోర్నమెంట్

- నిర్వహణ కమిటీ సభ్యుల సమావేశంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజకవర్గంలో ఈనెల 14వతేదీ నుంచి జరగనున్న వైఎస్ఆర్ గ్రామీణ మెగా క్రికెట్ టోర్నమెంట్ ను విజయవంతం చేయాలంటే కలిసికట్టుగా పనిచేయాలని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సూచించారు. గురువారం తుమ్మలగుంట క్రికెట్ క్రీడామైదానంలో పార్టీ నేతలు, క్రికెట్ పై అవగాహన కలిగిన వారితో సమావేశమైన ఎమ్మెల్యే చెవిరెడ్డి టోర్నమెంట్ నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేశారు. ఆయా డివిజన్ పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు బాధ్యత తీసుకుని పోటీల్లో పాల్గొనే ప్రతి ఒక్కరినీ టోర్నమెంట్ ప్రారంభం రోజున తీసుకుని రావాలని విజ్ఞప్తి చేశారు. తుమ్మలగుంట సమీపంలో ఏర్పాటు చేసిన అతిపెద్ద క్రీడామైదానంలో ఈనెల 14 నుంచి టోర్నమెంట్ ప్రారంభం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే ప్రాంగణంలో 12 మైదానాలు ఏర్పాటు చేసి ఒక్కొక్క మైదానంలో ప్రతి రోజు నాలుగు మ్యాచ్ ల చొప్పున 70కి పైగా మ్యాచ్ లను నిర్వహించేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాత్రి, పగలు నిరంతరాయంగా పోటీలు జరిగేవిధంగా అతిపెద్ద ఫ్లడ్ లైట్లు కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. మొత్తం టోర్నమెంట్ పూర్తిగా విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కష్ట పడాలన్న ఎమ్మెల్యే చెవిరెడ్డి కమిటీలను ఏర్పాటు చేసి ఎవ్వరికి వారికి బాధ్యతలను అప్పగించారు. అందరికీ రుచికరమైన భోజనాలు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం నుంచి ముగింపు వరకు ఉదయం నుంచి రాత్రి వరకు నిరంతరం రుచికరమైన భోజనం ఏర్పాటు చేసేలా ఎమ్మెల్యే చెవిరెడ్డి చర్యలు తీసుకున్నారు. క్రీడాకారులతో పాటు ప్రేక్షకులు సైతం తృప్తిగా తినే విధంగా వంటకాలు సిద్ధం చేయాలని సూచించారు. వేసవి తీవ్రత దృష్ట్యా తాగు నీరు కొరత లేకుండా చూసు కోవాలన్నారు. ప్రతి గ్రౌండ్ కు ఇన్ చార్జ్ లను ప్రకటించిన ఆయన అక్కడ ఏ సమస్యా తలెత్తకుండా చూడాల్సిన బాధ్యతలను అప్పగించారు.

అక్రమ లేఔట్ గ్రామస్తుల వినతి

విశాలాంధ్ర పెళ్లకూరు : పెళ్లకూరు మండలంలోని తాళ్వాయి పాడు గ్రామ కార్యదర్శి మా గ్రామము కేంద్రస్థాయి, రాష్ట్రస్థాయి ప్రభుత్వాలలో గుర్తింపు పొందిన ఆదర్శ గ్రామము ప్రస్తుతం ఆదర్శానికి బదులు అరాచకానికి నిలయంగా మారింది .అందులో మీ పాత్ర ఎంతో మీకే తెలుసు, మా గ్రామానికి వచ్చి లేఔట్స్ (వెంచర్లు) వేసిన వానర్లు మా గ్రామానికి రావలసిన పది పర్సెంట్ భూమి ఇవ్వలేదు, దాని విలువ ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం 8 ఎకరాల 83 సెంట్లు 15 కోట్ల రూపాయలు, మరో వెంచర్లు 12 లక్షల రూపాయలు నిన్ను అడ్డం పెట్టుకుని గ్రామానికి మొండి చేయి చూపిస్తున్నారు. ఈ విషయమై నీకు పలుమార్లు గ్రామ పెద్దలు విన్నవించినా ఫలితం లేకపోవడంతో ఉన్నత అధికారులను ఆశ్రయించాం, కానీ నీవు ఉన్నతాధికారం మాటలు సైతం లెక్కచేయక ఎ దేచ్చగా అక్రమ లేఔట్ ల లో అమ్మకాలు చేయిస్తున్నావు, ప్రస్తుతం జిల్లా కలెక్టర్ కు స్పందనలో గ్రామస్తులు తమ గోడు వినిపించగా, డీఎల్పిఓ ఆదేశాల మేరకు రెండు చోట్ల మొక్కుబడిగా అక్రమ లేఅవుట్లంటూ బోర్లు పెట్టి , పెట్టిన అరగంటకి అవి లేవు దీనికి కారణమైన వారిపై మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటారో మాకు తెలియాజేయాలి,అక్రమ లేఔట్ అమ్మకాలు, రిజిస్ట్రేషన్లు ఆపుటకు లిఖితపూర్వకంగా సబ్ రిజిస్టర్ ఆఫీసులో లెటర్ ఇస్తానని డీఎల్పిఓ కి చెప్పి ఇప్పటికీ ఇచ్చిన దాఖలాలు కనిపించట్లేదు. అంతేకాదు గ్రామంలో పై విషయాలు సంబంధించి గ్రామస్తులు మధ్య గొడవలకు ప్రధాన కారకులు మీరే అవుతున్నారు.

నేడు డయల్ యువర్ టీటీడీ ఈవో

విశాలాంధ్ర - తిరుమల : తిరుమలలో ప్రతినెలా జరిగే డయల్ యువర్ టీటీడీ ఈవో కార్యక్రమం మే 12వ తేదీ శుక్రవారం ఉదయం 9 నుండి 10 గంటల మధ్య తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలు, సూచనలు, సలహాలను టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి తో ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు 0877-2263261 నెంబర్ కు సంప్రదించవచ్చును.

నిరాశ్రయులకు భోజనం పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : మైనాబాయి జైను జ్ఞాపకార్థం వారి భర్త పారస్ మహాజైన్ దాతృత్వంతో గూడూరు పట్టణం, గమళ్లపాలెంలోని మై ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేప్మా, మునిసిపాలిటీ నిర్వహిస్తున్న నిరాశ్రయుల వసతి గృహంలోని నిరాశ్రయులకు భోజనం, పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు మనీష్ కుమార్ జైన్, కడియం వెంకటేశ్వర్లు, నాగరాజు, బండి సాయి, వసతి గృహ సిబ్బంది రాహుల్, కలీమ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మనోజ్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్రమోహన్ ఆధ్వర్యంలో బిజెపి తిరుపతి పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు సన్నారెడ్డి దయాకర్ రెడ్డి సహకారంతో బీజేవైఎం తిరుపతి పార్లమెంటరీ నూతన జిల్లా కమిటీని ఎంపిక చేశారు. అందులో భాగంగా గూడూరుకి చెందిన గిద్దలూరి మనోజ్ కుమార్ ను బీజేవైఎం తిరుపతి పార్లమెంటరీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేశారు. మనోజ్ ఎంపిక పట్ల గూడూరు పట్టణం, తిరుపతి జిల్లాలోని అనేకమంది యువత హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు, గతంలో ఏబీవీపీలో జాతీయస్థాయిలో పనిచేసి, రాజకీయ పార్టీలోకి అడుగులు వేస్తున్న సందర్భంగా తిరుపతి జిల్లా బిజెపి పెద్దలు, పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి బాధ్యత ఇచ్చినందుకు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కిషన్ రెడ్డికి, పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

ఆలయాల అభివృద్ధి పనులపై జేఈవో సమీక్ష

విశాలాంధ్ర-తిరుపతి: టీటీడీ ఆలయాల అభివృద్ధి పనులపై జేఈవో వీరబ్రహ్మం గురువారం అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన రంపచోడవరంలో ఈనెల 17 నుంచి 22వ తేదీ వరకు శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమష్టిగా పనిచేయాలని కోరారు. ధర్మప్రచార రథాల ద్వారా పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని చెప్పారు. భక్తులకు సేవలందించేందుకు శ్రీవారి సేవకులను ఆహ్వానించాలని సూచించారు.జమ్మూలో నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో జూన్ 3 నుంచి 8వ తేదీ వరకు మహాసంప్రోక్షణ జరుగనుందన్నారు . ఇందుకోసం తగినంత మంది సిబ్బందిని డెప్యుటేషన్ పై పంపాలని ఆదేశించారు. సిబ్బందికి బస, భోజన వసతి కల్పించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఆలయం వద్ద పచ్చదనం పెంచాలని డిఎఫ్ఓను ఆదేశించారు. ఆకట్టుకునేలా పుష్పాలంకరణ, విద్యుద్దీపాలంకరణ చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. మహాసంప్రోక్షణ కార్యక్రమం గురించి తెలిసేలా శ్రీ వైష్ణోదేవి ఆలయం, ఇతర ప్రముఖ ప్రాంతాల్లో హోర్డింగులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రచార రథంతో పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు.జూన్ 13న తిరుపతిలోని పేరూరు బండ వద్ద గల వకుళమాత ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. అక్కడ ఇంజినీరింగ్, అటవీ విభాగాల ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు.ఈ నెల 13న తాతయ్యగుంట గంగమ్మకు టీటీడీ తరఫున సారె సమర్పించేందుకు ఏర్పాట్లు చేపట్టాలని శ్రీ గోవిందరాజస్వామి ఆలయ అధికారులను ఆదేశించారు. గతేడాది నిర్దేశించిన మార్గంలోనే భజన బృందాల భజనలు, కోలాటాల నడుమ ఊరేగింపుగా సారెను తీసుకెళ్లాలన్నారు.ఈ నెల 21 నుంచి 25వ తేదీ వరకు శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయ మహా సంప్రోక్షణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని కపిలతీర్థంలో పురాతన శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయంలో మే 14న మహాసంప్రోక్షణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు.అన్ని ఆలయాల్లో టీటీడీ సిబ్బంది, భక్తులు, శ్రీవారి సేవకుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకుని తనకు సమర్పించాలని జేఈవో ఆదేశించారు. అవసరమైన ఆలయాల్లో జలప్రసాదం యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. మెరుగైన పారిశుద్ధ్యం కోసం ప్రత్యేక డ్రైవ్ చేయాలని సూచించారు. దాతల సహకారంతో ఆలయాల వద్ద అన్నప్రసాదాలు పంపిణీకి తగిన చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఆలయాలు, కళ్యాణ మండపాలపై నివేదిక సమర్పించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.వర్చువల్ సమావేశంలో ఎస్ఈ సత్యనారాయణ, హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి శ్రీనివాసులు, డిఎఫ్వో శ్రీనివాస్, డిఈ ఎలక్ట్రికల్స్ చంద్రశేఖర్, గార్డెన్ డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, ప్రత్యేకశ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, డెప్యూటీ ఈవోలు శాంతి, రమేష్ బాబు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ సారెలో నగర పాలక సిబ్బంది అందరూ పాల్గొనాలి:కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తిరుపతి తాతయ్యగుంట గంగమ్మకు సారె సమర్పించే కార్యక్రమం శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమ వుతుందని, నగరపాలక సంస్థలోని అధికారులు, సిబ్బంది అందరూ సారె సమర్పణ కార్యక్రమంలో పాల్గొనాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ తెలిపారు. శుక్రవారం సారె సమర్పణ కార్యక్రమ ఏర్పాట్లపై తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో విభాగ అధిపతులతో గురువారం సాయంత్రం ప్రత్యేక సమావేశం జరిగింది. అధికారులకు కమిషనర్ హరిత ఐఏఎస్ సూచనలు చేస్తూ గంగమ్మకు భక్తి శ్రద్దలతో సారె సమర్పించేలా అన్ని ఏర్పాట్లను పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. సారె సమర్పణలో పాల్గొనే కళాకారులకు, భక్తులకు త్రాగునీరు, మజ్జిగ అందుబాటులో వుండేలా పాయింట్లను ఏర్పాటు చేయాలన్నారు. కళాకారులకు రోడ్డుపై నడిచేటప్పుడు కాళ్ళు కాలకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని పిచికారి చేయించాలన్నారు. అదేవిధంగా గంగమ్మ ఆలయ అధికారులకు సారె తీసుకొస్తున్న విషయాన్ని తెలియబరచాలన్నారు. సారె తీసుకెల్లె రిజర్వాయర్ రోడ్డు, ఓల్డ్ మెటర్నిటి రోడ్, భవాని నగర్ జంక్షన్, వివి మహాల్ రోడ్, ఓల్డ్ మునిసిపల్ కార్పొరేషన్ సర్కిల్, తుడా సర్కిల్ ప్రాంతాల్లో శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ సమర్పించే గంగమ్మ సారె సమర్పణకు అందరూ సహకరించి, పాల్గొనాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ స్పష్టం చేసారు. ఈ సమిక్షా సమావేశంలో అదనపు కమిషనర్ సునీత, ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీరు వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారి కె.ఎల్.వర్మ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఎగ్జామినర్ రామచంద్రా రెడ్డి, సెక్రటరీ రాధిక, ఏసిపిలు బాలసుబ్రమణ్యం, షణ్ముగం, డిఈలు విజయకుమార్ రెడ్డి, రవీంద్రరెడ్డి, సంజీవ్ కుమార్, గోమతి, మెప్మా కృష్ణవేణి, మేనేజర్ చిట్టిబాబు పాల్గొన్నారు

విశాలాంధ్ర

చిత్తూరు జిల్లా

వెదురుకుప్పంలో భూదందాలు అరికట్టాలి

విశాలాంధ్ర-వెదురుకుప్పం: 2019 వైసిపి ప్రభుత్వం ఏర్పాటైనప్పటినుండి ఇప్పటివరకు వెదురుకుప్పం లో భూ దందాలు, భూ అక్రమణలు నిరాటంకంగా కొనసాగుతూనే ఉన్నాయని జనసేన పార్టీ గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న తెలిపారు.గురువారం డిప్యూటీ తహసీల్దార్ కోమల కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో భూ సమస్యలు పునరావృతం అవుతూనే ఉన్నాయనీ అన్నారు. గత కొంతకాలంగా గొడుగు చింత పంచాయతీ తార్లబైలు సరిహద్దు ప్రాంతాల్లో విచ్చలవిడిగా ప్రభుత్వ భూములు ఆక్రమించుకుంటున్నారనీ, వీటిని అడ్డు కట్ట వెయ్యకపోతే భవిష్యత్తులో భూమిలేని నిరుపేదలకు సహాయం చేయటానికి ఒక సెంటు భూమి కూడా దొరకదనీ లేఖలో పొందుపరచారు. మండలంలో భూదంధాలు అరికట్టాలనీ, ప్రభుత్వభూమిని అక్రక్రమించేవారు శాపగ్రస్తులనీ భూ ఆక్రమణదారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుపేదలకు మిగులు భూమి లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. తార్ల బైలు ప్రాంతాన్ని సందర్శించి భూ అక్రమణ చేసే వారి మీద కఠినాతి కఠినమైన చర్యలు రెవిన్యూ చట్టపరిధిలో తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడవలసిందిగా మండల తహాశీల్దార్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సతీష్, జిల్లా సంయుక్త కార్యదర్శి కోలార్ వెంకటేష్, సీనియర్ నాయకులు శేఖర్ , కార్వేటినగరం మండలం ఉపాధ్యక్షులు విజయ్ పాల్గొన్నారు.

వారు వదిలేశారు.... వైకాపా ప్రభుత్వం పూర్తి చేసింది

విశాలాంధ్ర - వి కోట : గ్రామాల్లో అభివృద్ధి చేశామని చెప్పుకునే తెదేపా ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆర్భాటంగా చేసిన ఉత్తుత్తి ప్రారంభోత్సవాల తోనే సరి పుచ్చేసి ప్రజలను మోసం చేస్తోందని ఎంపీపీ యువరాజ్ అన్నారు. నిజమైఇ అభివృద్ధి అంటే ఏంటో మండలంలోని ఏ గ్రామానికి వెళ్లినా కనపడే వందల మీటర్ల డ్రైనేజీలు, వందల మీటర్ల సిమెంటు రోడ్ల రూపంలో కనబడుతుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే ఎమ్మెల్యే వెంకటేగౌడ మాట్లాడుతూ నాడు. తెలుగుదేశం పార్టీ హయాంలో వదిలేసిన వి. కోట పాముగానిపల్లె రోడ్డు నుండి బైరుపల్లె వరకు సుమారు 1.3 కిలో మీటర్ల సిమెంట్ రోడ్డు ను ఒక కోటి 30 లక్షల రూపాయలతో నిర్మించిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కే సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా సిమెంట్ రోడ్ల వద్ద నిలబడి సెల్ఫీ ద్వారా అభివృద్ధి ని చూపించారు.

దారి సమస్య పరిష్కారానికి చర్యలు: తహసీల్దార్

విశాలాంధ్ర - చౌడేపల్లె : చౌడేపల్లి మండలం శెట్టి పేట పంచాయతీ సర్వే నంబర్ 24/4 నందు శెట్టి పేట నుండి ఎర్రపల్లి వరకు సుమారు మూడు కిలోమీటర్లు దూరం ప్రభుత్వ రోడ్డు ఉంది.ఇటీవల కాలంలో దారికి చుట్టుప్రక్కల ఉన్న రైతులు దారిని పొలాల్లోకి కలిపివేశారు.దీంతో ఎర్రపల్లి గ్రామస్తులు శెట్టిపేట గ్రామ సచివాలయానికి రాకపోకలు కొనసాగించడానికి తీవ్రఇబ్బంది పడేవారు.రోడ్డు సర్వే చేయించి దారి సమస్యను పరిష్కరించాలని చౌడేపల్లి మండలం జైభీమ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చిత్తూరు కలెక్టర్ వారికి స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు.సదరు సమస్యను పరిష్కరించాలని చౌడేపల్లి మండల తహసిల్దారు మాధవరాజుకు ఆదేశాల జారీ చేశారు.ఈ మేరకు గురువారం శెట్టిపేట వీఆర్వో,సర్వేయర్ రెడ్డప్ప,మణిల ఆధ్వర్యంలో ఆ సర్వే నంబరులో ఉన్న పొలాన్ని పరిశీలించి,రైతులు వ్యవసాయ పొలాలు సాగు చేయటంతో ప్రస్తుతం సర్వే నిలిపివేసి పంట అయిపోయిన తర్వాత సర్వే చేస్తామని వీఆర్వో రెడ్డప్ప రైతులకు హామీ ఇచ్చారు.తహసిల్దార్ మాధవ రాజు సైతం గ్రామస్తులకు ఇబ్బంది లేకుండా దారి సమస్యను పరిష్కరిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు బ్యాంకు రెడ్డప్ప,రైతులు సరళమ్మ,సదాశివరెడ్డి,ధనంజయ,గ్రామ సర్పంచి ఓబుల్ రెడ్డి,రామకృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

చలివేంద్రం ను ప్రారంభించిన కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరు నగరం పాత బస్టాండ్ వద్ద పాత్రికేయులు ఏర్పాటు చేసిన చలివేంద్రం ను కలెక్టర్ షన్ మోహన్ ప్రారంభించారు. చిత్తూరు ప్రెస్ క్లబ్, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేసవి చలివేంద్రం ను సోమవారం కలెక్టర్ షన్ మోహన్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణ ప్రారంభించారు. అనంతరం బస్సు స్టాప్ వద్ద ఉన్న ప్రయాణికులకు నీళ్లను మజ్జిగను అందజేశారు. పాత్రికేయులు సేవా కార్యక్రమాన్ని కలెక్టర్ అభినందించారు. కమిషనర్ అరుణ మాట్లాడుతూ నిత్యం వార్తల సేకరణలో బిజీగా ఉన్న పాత్రికేయులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. చిత్తూరు ప్రెస్ క్లబ్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుల లోకనాథన్, ప్రెస్ క్లబ్ కార్యదర్శ అశోక్ కుమార్, ఉపాధ్యక్షుడు మహేష్ ,సంయుక్త కార్యదర్శి షకీల్ అభి , కార్యవర్గ సభ్యులు దొరస్వామి, చంద్ర, అయ్యప్ప, సీనియర్ పాత్రికేయులు వీర రాఘవులు, రమేష్ బాబు, మూర్తి, శివ ప్రసాద్, చంద్ర, నవీన్ బాలు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి

విశాలాంధ్ర -చిత్తూరు : రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రభుత్వ సంక్షేమ క్యాలెండర్ చాలా బాగుందని రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనులశాఖమాత్యులు డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ చే ముద్రించి జిల్లా కు పంపిణీ చేసిన ప్రభుత్వ సంక్షేమ క్యాలెండర్ ను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుస్తున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ క్యాలెండర్ వారీగా ప్రతి ఏడాది ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పథకాలను ప్రజలకు అందజేస్తోందన్నారు. ఈ ఏడాదికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన సంక్షేమ క్యాలెండర్ చూడ ముచ్చటగా ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

రాజీమార్గమే రాజమార్గం: సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీనివాస రావు

విశాలాంధ్ర-పలమనేరు : ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవడం రాజ మార్గమని పలమనేరు సీనియర్ సివిల్ జడ్జ్ పి శ్రీనివాసరావు అన్నారు. ఈ నెల 13 జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయడానికి గురువారం ఆయన స్థానిక న్యాయవాదులతో సమావేశంఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లోక్ అదాలత్ ద్వారా ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న కేసులను కక్షి దారులు రాజీమార్గంలో పరిష్కరించుకోవడం తో కక్షి దారులు వ్యయ ప్రయాసల కు గురికాకుండా ఉండవచ్చున్నారు. సివిల్ కేసులు చెక్ బౌన్స్ కేసులు రెవిన్యూ కేసులు మున్సిపల్ బ్యాంకు కేసులను కూడా జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ పోవడం ఉత్తమమన్నారు. ఏడాదికి లక్ష లోపు ఆదాయం కలిగిన వారు నిరుపేదలు మహిళలు విపత్తులకు గురైన వారు న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందచ్చున్నారు. పెండింగ్ లో ఉన్న సివిల్ కేసుల్లో లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకుంటే కోర్టు ఫీజును ప్రభుత్వం వాపసు చేస్తున్నారు.13న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే లక్ష్మీపతి పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

14 న జీ సరిగమప -గ్రాండ్ ఫినాలే

విశాలాంధ్ర-తిరుపతి: జీ తెలుగు పాపులర్ నాన్ ఫిక్షన్ షో సరిగమప గ్రాండ్ ఫినాలే మే 14వ తేదీ ఆదివారం జరగనుందని ఆ ఛానల్ ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు. ఈ సంగీత ప్రయాణంలో 14వ సీజన్గా ప్రారంభమైన సరిగమప ఛాంపియన్?షిప్? తుదిపోరుకు సిద్ధమైందన్నారు. ఈ ఆదివారం, మే 14న ప్రసారం కానున్న సరిగమప ఛాంపియన్షిప్ గ్రాండ్ ఫినాలేలో విజేతలెవరో తేలిపోనుందనీ, ఛాంపియన్స్ మధ్య జరుగుతున్న ఈ పోరులో టైటిల్ విన్నర్ ఎవరో తెలుసుకోవాలంటే ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానున్న సరిగమప ఛాంపియన్షిప్ గ్రాండ్ ఫినాలే ఎపిసోడ్?ని జీ తెలుగు ఛానల్లో తప్పకుండా చూడాలని కోరారు.జనవరి నుంచీ ప్రతి వారం తమ ప్రదర్శనలతో అలరిస్తున్న సరిగమప కంటెస్టెంట్స్ ఈ వారం మరిన్ని అద్భుత ప్రదర్శనలతో ప్రేక్షకులను మెప్పించేందుకు సిద్ధమయ్యారన్నారు. తుదిపోరులో తలపడేందుకు సిద్ధమైన కంటెస్టెంట్స్?, మెంటర్స్ ఎంట్రీతో ప్రారంభమయ్యే ఈ వారం ఎపిసోడ్? ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుందనీ, ముఖ్య అతిథిగా ప్రముఖ సంగీతల దర్శకుడు మణిశర్మ హాజరవుతారన్నారు. ఎనర్జిటిక్ యాంకర్ గా ప్రదీప్? వ్యవహరిస్తారని, హీరో అల్లరి నరేష్ తదితరులు పాల్గొంటారని చెప్పారు.

జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లా గా మార్చేందుకు కృషి :కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లా ను డ్రగ్స్ రహిత జిల్లా గా మార్చేందుకు కృషి చేయడంలోభాగంగా ప్రతి కళాశాల యాజమాన్యంవారికళాశాలలో మాదకద్రవ్యాల వాడకం లేదని డిక్లరేషన్ తప్పని సరిగా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్ పేర్కొన్నారు.గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశపుమందిరం లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన 2023- 24 సంవత్సరానికి సంబంధించి జిల్లా లోని ప్రైవేట్ జూనియర్ కళాశాల లగుర్తింపుకొనసాగింపు కొరకు జిల్లా సమన్వయ కమిటీ సమావేశంఆర్ ఐ ఓ, పోలీసు,అగ్నిమాపక శాఖ, డిపిఓ, మునిసిపాలిటీ సంబంధితఅధికారులతో సమీక్ష నిర్వహించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ను మాదక ద్రవ్యాల రహిత జిల్లా గా మార్చేందుకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో డ్రగ్స్ వాడకం వల్ల కలుగు అనర్థాలకుసంబంధించి విద్యార్థులకు అవగాహన కార్య క్రమాలు ఏర్పాటు చేసేందుకుకార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆర్ఐఓను ఆదేశించారు . జిల్లాలోని 67ప్రైవేటు31 ప్రభుత్వ కళాశాలలలోఈకార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ప్రైవేటు కళాశాలలో 2023-24సంవత్సరానికి సంబంధించివారి కళాశాల అనుమతి కొనసాగింపు కొరకు తప్పనిసరిగా వారి కళాశాలలో మాదక ద్రవ్యాలవాడకం లేదని అంశాన్ని ధ్రువీకరించిసంబంధిత యాజమాన్యాలు అందజేయాలన్నారు. ప్రైవేటు జూనియర్ కళాశాలల గుర్తింపు కొరకు ఏర్పాటైన త్రిసభ్య కమిటీ మరియు సంబంధిత శాఖల అధికారులు వారి పరిధిలో వారు పరిశీలించాల్సిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక నుఅందజేయాలన్నారు.ఇంటర్మీడియట్ బోర్డ్ నిబంధనల ప్రకారం ఫైర్ సర్టిఫికెట్, తరగతి గదుల కొలతలు, టాయిలెట్స్,ఆట స్థలం,ల్యాబరేటరీ,డ్రగ్స్ అబ్యూస్ సర్టిఫి కెట్స్ ని క్షుణ్ణంగా పరిశీలించి తుది నివేదికను వీలైనంత త్వరగా కమిటీకి సమర్పించాలన్నారు.ఈ సమావేశంలో తిరుపతి ఆర్ఐఓ రమేష్, డివిఈఓ చిత్తూరు దయమంద రాజు, జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి డిపిఓలక్ష్మి,మున్సిపల్ కమిషనర్అరుణ, డి ఎస్ పి శ్రావణ్ కుమార్,లెక్చరర్స్ హేమలత సుమంత్, సంబంధింతఅధికారులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి ఇంటా సంక్షేమం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - వి. కోట: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో నవరత్నాల పథకాల కింద ప్రతి ఇంటా ఏదో ఓ సంక్షేమ ఫలం అందుతోందని స్థానిక ఎమ్మెల్యే ఎన్. వెంకటేగౌడ అన్నారు. గురువారం మండల పరిధిలోని బైరుపల్లి పంచాయతీ లో నిర్వహించిన గడప గడప కు కార్యక్రమంలో భాగంగా గ్రామం లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. వారిని పలకరించారు. అనంతరం నవరత్నాల పథకాల్లో లబ్ధిదారులకు అందుతున్న సంక్షేమ పథకాల పై ఆరా తీశారు. ప్రస్తుతం వైకాపా ప్రభుత్వం లో అందుతున్న పథకాల తో మీరు తృప్తిగా ఉన్నారా... అడిగి తెలుసుకుంటూ సమస్యలు ఉంటే అక్కడికక్కడే పరిష్కారం చేసుకుంటూ ముందుకు సాగారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ జి. శ్రీనివాసులు, ఎంపిపి యువరాజ్, సర్పంచ్ నీలమ్మ,ఎంపీటిసి మురుగేష్,సింగిల్ విండో చైర్మన్ శ్రీరాములు రెడ్డి, పంచాయతీ కన్వీనర్ వై. శంకర్ రెడ్డి, మురళి, త్యాగరాజు రెడ్డి, నాయకులు ఓకే నాగరాజు, మంజు, సుభాష్ మునిరత్నం, ఇతర పంచాయతీల సర్పంచులు దామోదర్, సుభాష్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలుని బ్రహ్మోత్సవాలకు నగరం ముస్తాబు

-14 ఎకరాల్లో అతి పెద్ద స్కంధపుష్కరిణి -ఆకట్టుకునే ఏక ధ్వజస్తంభం

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరం ప్రసిద్ధి శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో మే 13 నుంచి 21 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని టీటీడీ ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. పది రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో స్వామివారు రోజుకో అవతారంలో వివిధ వాహనాలపై పురవీధుల్లో విహరిస్తారని తెలిపారు. మే 12వ తేదీ శుక్రవారం సాయంత్రం అంకురార్పణ, 13 శనివారం 10నుంచి 10.30 మధ్య కర్కాటక లగ్నమందు ధ్వజారోహణం, రాత్రికి పెద్ద శేషవాహనం, 14 ఆదివారం చిన్నశేష వాహనం, రాత్రికి స్వామివారు వీణాపాణై హంసవాహనంపై ఊరేగుతారు. 15 సోమవారం ఉదయం సింహవాహనం, రాత్రికి ముత్యపుపందిరి వాహనం. 16 మంగళవారం కల్పవృక్షవాహనం. ఆర్జిత కళ్యాణోత్సవం, రాత్రి సర్వభూపాల వాహనం.17 బుధవారం ఉదయం మోహినీ అవతారం. రాత్రికి గరుడ సేవ, 18 గురువారం ఉదయం హనుమంత వాహనం. సాయంత్రం గజవాహనం. 19 శుక్రవారం ఉదయం సూర్యప్రభ, రాత్రి చంద్రప్రభ వాహనాలు, 20 శనివారం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం. 21 ఆదివారం ఉదయం చక్రస్నానం, సాయంత్రం ధ్వజా అవరోహణ కార్యక్రమాలు జరుగుతుందన్నారు. -14 ఎకరాల అతి పెద్ద స్కంధపుష్కరిణి 19వ శతాబ్దంలో కరువు నుంచి ప్రజలను కాపాడేందుకు అప్పటి కార్వేటినగరం సంస్థానాధీశుడైన వెంకటపెరుమాళ్ రాజు 14 ఎకరాల విస్తీర్ణంలో స్కంధ పుష్కరిణిని నిర్మించారు. కూలీలకు స్వయంగా మహారాజే ధనాన్ని దోసిళ్లతో నాణ్యాలను కూలిగా ఇచ్చేరని చెబుతారు. దక్షణాసియాలోనే ఎక్క ఇలాంటి పుష్కరిణి చేదంటున్నారు. పుష్కరిణి మెట్లపై నాటి శిల్పకళదేవతామూర్తులు, సర్పాలు, శృంగార శిల్పాలు)ను చూడవచ్చు. నీటి మట్టం కూడా ఏ వైపు చూసినా సమాతంరంగా ఉండటం నాటి శిల్పుల గొప్పతనానికి నిదర్శనంగా నిలుస్తోంది. ప్రతి ఎటా శ్రీవేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చక్రస్నానాన్ని తెప్పోత్సవాలను శ్రీవేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చక్రస్నానాన్ని, తెప్పోత్సవాలను పుష్కరిణిలో వైభవంగా నిర్వహిస్తారు అలాగే పుష్కరిణి సమీపంలో వెలసిన శ్రీసుబ్రమణ్యస్వామి ఆలయ తెప్పోత్సవాలు కూడా ఈ పుష్కరిణిలో ఏటా వేడుకగా నిర్వహిస్తారు. అయితే పుష్కరిణీలో నీరాలి మండపం నిర్మాణ పనులు జరుగుతుంది. -ఆలయ ప్రత్యేకత తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారితో పూజలందుకొంటున్న రుక్మిణీ, సత్యామ సమేత శ్రీవేణుగోపాలస్వామి దేవతా మూర్తులను ఇక్కడికి తెప్పించి వైఖానసులచే ప్రతిష్టించినట్లు పురాణ కథనం, సంతాన ప్రదాతగా శ్రీవేణుగోపాలస్వామి విరాజిల్లుతున్నారు. ఆకాశరాజు తర్వాతి వంశానికి సంతానం కలగక పోవడంతో నారాయణరాజు వెంకటాచలమున తపస్సు చేసి శ్రీనివాసును అనుగ్రహం పొందినట్లు పురాణ కథనం. ఆయన వంశానికి చెందిన వెంకటపెరుమాళ్ రాజు 1810-1719 సంవత్సరాల మధ్య కాలంలో ఆలయాన్ని నిర్మించినట్లు ప్రతీతి. ఆలయంలోని శిల్పకళా సౌందర్యం వర్ణనాతీతం. సంసాధీశుల పాలన అనంతరం 1938 నుంచి ఈ ఆలయం నిర్వాహణ దేవాదాయశాఖ పరిధిలోకి వచ్చింది. 1989 ఏప్రిల్ పదో తేదీ నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోకి వచ్చింది. ఆలయంలో మకరతోరణం, గోమాతతో రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలుడి విగ్రహాలను ఏకశిలతో రూపొందించడం విశేషం. ఆలయ ఆవరణంలో శ్రీఆంజనేయస్వామి ఆలయం ఎదుట ఉన్న సుమారు వంద అడుగులకు పైగా ఏక శిల ధ్వజస్థంభం భక్తులను ఆకట్టుకుంటోంది.

బాలికపై అత్యాచారం చేసిన నిందితున్ని శిక్షించాలి

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు మున్సిపల్ పరిధిలో ఉన్న నీళ్ల కుంటగ్రామంలో ఓ బాలికపై అత్యాచారం చేసిన నాగరాజు అనే దుర్మార్గున్ని కఠినంగా శిక్షించాలని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ బృందం డిమాండ్ చేశారు. అందులో భాగంగా గురువారం మానవ హక్కుల బృందం నీళ్ళకుంట గ్రామంలో బాధితురాలు ఇంటి వద్దకు వెళ్లగా వారు సమయానికి ఇంటి దగ్గర లేకపోవడంతో చుట్టుపక్కల ఉన్న వారిని జరిగిన సంఘటనపై అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా జిల్లా నాయకులు డివి మునిరత్నం, వేళాయుధం, మాట్లాడుతూ బాలికకు మాయమాటలు చెప్పి అఘాయిత్యానికి పాల్పడి గర్భవతిని చేయడం దుర్మార్గమైన చర్యని అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో కూడా అతనిపై నేర చరిత్ర ఉందని అటువంటి కిరాతకున్ని కఠినమైన సెక్షన్లు పెట్టి శిక్షలు పడే విధంగా అధికారులు చొరవ చూపాలని కోరారు. అనంతరం మహిళ నాయకురాలు రాజేశ్వరి, హేమలత మాట్లాడుతూ సమాజంలో అనేక చోట్ల మైనర్ బాలికల పైన అఘాయిత్యాలు జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారులు,పటిష్టమైన చర్యలు తీసుకోకపోవడంతో ఇలాంటి ఘటనలు పునరావతం అవుతూనే ఉన్నాయని తెలిపారు. అనంతరం పార్థసారథి మాట్లాడుతూ ఇటువంటి దుర్మార్గులకు బెయిల్ మంజూరు కాకుండా న్యాయవాదులు కూడామంచి మనసుతో పటిష్టమైన నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.అనంతరం బాధిత కుటుంబం పలమనేరు పోలీస్ స్టేషన్ దగ్గర ఉంటే అక్కడికి వెళ్లి పరామర్శించి మరికొన్ని విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మోహన్ బాబు, వినోద్, సుబ్రహ్మణ్యం, చెంగప్ప,మునప్ప తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

విశాలాంధ్ర - ఐరాల : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు అన్నారు. గడపగడపకు కార్యక్రమంలో భాగంగా ఐరాల మండలం పొలకల 1 సచివాలయ పరిధిలోని తాళంబేడువారిపల్లి, నరసింగాపురం, పీ. రెడ్డి వారి పల్లి దిగువ, ఎగువ బీసీ కాలనీ, పి.రెడ్డివారి పల్లి మరియు దళితవాడ, చల్లా వారి పల్లి లలో గురువారం ఎమ్మెల్యే పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే పెన్షన్ అందుతుందా, ప్రభుత్వ గృహాలు వచ్చినాయా లేదా అడిగి తెలుసుకున్నారు. అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నిర్మలాదేవి, తాహసిల్దార్ సుశీల, ఏపీఎం ప్రభాకర్ రెడ్డి, పొలకల సచివాలయ ఈవో కుసుమకుమారి, సర్పంచ్ వసంత,మండల కన్వీనర్ బుజ్జి రెడ్డి, ఎంపీపీ మోహన్, సీనియర్ నాయకులు చిగరపల్లి గణేష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, ఎంపీటీసీ లతా రాజేష్ రెడ్డి, లోకనాథరెడ్డి, శాంతి సాగర్ రెడ్డి, రవి రెడ్డి, ఎంపీటీసీ సాగర్ రెడ్డి, టెరిన్ రెడ్డి, సతీష్ రెడ్డి, సచివాలయ కన్వీనర్లు భాస్కరరావు, సురేంద్ర రెడ్డి, వేణుగోపాల్ నాయుడు, సీసీ ముని రాజు, ధనంజయ, రెడ్డప్ప, బుల్లెట్ రాము, బ్రహ్మ తేజ, ఢిల్లీ బాబు సచివాలయ సిబ్బంది మరియు గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మకు సారె సమర్పించిన కమిషనర్ కుటుంబసభ్యులు

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి గ్రామ దేవత తాతయ్యగుంట గంగమ్మ జాతర రెండవ రోజు గురువారం గంగమ్మకు సంప్రదాయబద్ధంగా సారెను సమర్పించిన తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత ఐఏఎస్, అనీల్ కుమార్ దంపతులు సారె సమర్పణ కార్యక్రమంలో కమిషనర్ స్వగృహం నుండి హరిత, అనిల్ కుమార్ దంపతులు, వారి కుటుంబసభ్యులతో బాటు తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి దంపతులు, నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణ, కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది ఆధ్యాంతం పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. తిరుపతి లీలామహల్ సర్కిల్ వద్ద కమిషనర్ ఇంటి నుంచి భారీ ఊరేగింపుగా మేళా తాళాలు, మంగళ వాయిద్యాలు, విచిత్ర వేషధారణలు నడుమ సారేను గంగమ్మకు సమర్పించిన మున్సిపల్ కమీషనర్ హరిత దంపతులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ గంగమ్మ జాతరలో ప్రతి ఒక్కరూ అత్యంత భక్తశ్రద్ధలతో పాల్గొంటు న్నారని, కమిషనర్ హరిత భక్తిశ్రద్ధలతో, నిబద్ధతతో అమ్మవారికి సారెను సమర్పించి మొక్కులు తీర్చుకోవడం అందరికి ఆదర్శనియమన్నారు. తిరుపతి నగరంలో పుట్టినప్పటి నుండి ప్రతి సంవత్సరం గంగమ్మకు వేషాలు వేస్తూ, జాతర జరుపుకుంటున్నామని, ఈ సంవత్సరం తిరుపతి జాతరలో తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్గా పాల్గొనడం అమ్మవారి కృపేనన్నారు.

సుబ్రమణ్యస్వామి ఆలయంలో ఘనంగా పూజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరం ప్రసిద్ధి స్కంధ పుష్కరిణీ సమీపంలో వెలసి ఉన్న వళ్లీ, దేవసేన సమేత శ్రీసుబ్రమణ్యస్వామి ఆలయంలో గురువారం షష్టి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి మూల విరాట్కు అర్చనలు, అభిషేకాలు చేపట్టారు. అనంతరం స్వామివారి విగ్రహాలను పట్టు వస్త్ర, సుగంధభరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ క్రమంలో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. 'భక్తులకు ఆలయ అధ్యక్షుడు కేశవరెడ్డి తీర్థ ప్రసాదలను అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పలువురు పాల్గొన్నారు.

ఉపాధి పనులు తనిఖీ

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలం బోడి రెడ్డి గారి పల్లి పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీవో సుగుణమ్మ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతికూలికి పనులు కల్పిస్తామని పనులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మాస్టర్లను పరిశీలించి కూలీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మంజూరైన పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా కూలీలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎంపీడీవో వెంట ఏపిఓ షౌకత్ ఆలీ, ఈసీ కృష్ణయ్య, ఎఫ్ఏ లత తదితరులు ఉన్నారు.

భాజపా వినూత్న కార్యక్రమం

విశాలాంధ్ర - వి. కోట : ప్రజా చార్జ్ షీట్ పేరిట మండల భారతీయ జనతా పార్టీ వినూత్న కార్యక్రమం నిర్వహిం చారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసుకున్న ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ పంచాయతీ, మండల పరిధిలోని సమస్యలను ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి వాటిని పరిష్కరించేందుకు చేపట్టిన కార్యక్రమమే ప్రజా చార్జ్ షీట్ గా పేర్కొన్నారు. ఇందులో భాగంగా. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మైందల రామచంద్రుడు, మండల పార్టీ అధ్యక్షుడు కొంగాటం విజయ్, నాయకులు గోపినాథ్ నాయుడు, శివ, నక్కనపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విరభూసిన మే పుష్పాలు

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు ప్రకృతి కన్వీనర్ మల్లిచెట్ల దేవేంద్ర గారి ఇంటి ఆవరణంలో మే పుష్పాలు విరగబోసాయి. ఈ సందర్భంగా దేవేంద్ర మాట్లాడుతూ ఇవి సంవత్సరానికి ఒకసారి మే నెలలో మాత్రమే వికసిస్తాయని చెప్పారు. పువ్వులు వికసించాక మట్టిలో గల దుంపలు అలాగే ఉండి మరుసటి సంవత్సరానికి మళ్లీ అది పువ్వులను వికసింపజేస్తాయి అని చెప్పారు.ఈ పువ్వులను చూడడానికి చుట్టుప్రక్కల నివాసం ఉంటున్న మహిళలు పెద్ద ఎత్తున చేరుకొని చూశారు.

పరకామణి మేనేజ్మెంట్ సిస్టమ్ యాప్ను అభివృద్ధి చేయండి:టిటిడి ఈవో

విశాలాంధ్ర - తిరుమల : విదేశీ కరెన్సీ ధ్రువీకరణ కోసం ప్రత్యేకంగా పరకామణి మేనేజ్మెంట్ సిస్టమ్ యాప్ను అభివృద్ధి చేయాలని టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి టీటీడీ ఐటీ విభాగం అధికారులను ఆదేశించారు. గురువారం తిరుపతిలోని శ్రీ పద్మావతి విశ్రాంతి భవనంలో వివిధ బ్యాంకులకు చెందిన బ్యాంకు అధికారులతోపాటు పరకామణి డిప్యూటీ ఈవో తో కలసి పరకామణి పనులపై సమీక్షించిన ఇఓ పెండింగ్లో ఉన్న కరెన్సీ నోట్లు, నాణేలను త్వరితగతిన క్లియర్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విదేశీ కరెన్సీ క్లియరెన్స్ కోసం ప్రత్యేకమైన పరకామణి మేనేజ్మెంట్ సిస్టమ్ అప్లికేషన్ను అభివృద్ధి చేసి, ఎంహెచ్ఏ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా వాటిని ఎస్బిఐ కు అందజేయాలని ఐటి జిఎం సందీప్ రెడ్డిని ఆదేశించారు. అనంతరం ఈఓ పెండింగ్లో ఉన్న నాసిరకం, కట్ నోట్లను క్లియర్ చేయాలని, ఎలాంటి జాప్యం లేకుండా వాటిని మార్పు చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సంబంధిత బ్యాంకర్లను కోరారు.అంతకుముందు బ్యాంకర్లతో కలిసి లడ్డూ కౌంటర్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటికే వివిధ బ్యాంకులు స్పాన్సర్ చేస్తున్న 30 కౌంటర్లు కాకుండా మిగిలిన కౌంటర్లను కూడా స్పాన్సర్ చేయాలని బ్యాంకర్లను ఈఓ కోరారు. ఈ సమావేశంలోఆరోగ్య, విద్యాశాఖ జేఈవో సదా భార్గవి, ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ్కుమార్, ఎఫ్ఏసీఏవో బాలాజీ, అదనపు ఎఫ్ఏసీఏవో రవిప్రసాద్, సీఏవో శేష శైలేంద్ర, డిప్యూటీఈవోలు రాజేంద్రకుమార్, లోకనాథం, పోటు ఏఈవో శ్రీనివాసులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

ఉచిత భరత నాట్యం శిక్షణా తరగతులు నిర్వహించడం మంచిదే

విశాలాంధ్ర జనరల్ మేనేజర్ పి హరినాథ్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి : ప్రాచీన కళలు ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి చేపట్టిన ఉచిత భరత నాట్యం శిక్షణా తరగతులు చాలా శుభపరిణామం అని విశాలాంధ్ర జనరల్ మేనేజర్ పి హరినాథ్ రెడ్డి అన్నారు . గురువారం స్థానిక బైరాగి పట్టేడ లోని గంధమనేని శివయ్య కృష్ణారెడ్డి మెమోరియల్ సొసైటీ హాల్ లో ఉచిత శిక్షణా తరగతులు ను విశాలాంధ్ర జనరల్ మేనేజర్ పి.హరినాథ్ రెడ్డి, సిఐటియు రాష్ట్ర నాయకులు కందారపు మురళి , ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య , ఎఐటియుసి రాష్ట్ర నాయకులు వి. మురళి, జె. విశ్వనాథ్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పి.హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు సెల్ ఫోన్, టివి ప్రభావం వలన మానసిక జబ్బులు వస్తున్నాయన్నారు. రాజుల కాలంలోనే వినోదం కోసం కూచిపూడి నృత్యం, భరత నాట్యం, జానపద నృత్యాలలో భాగంగా బుర్ర కథలు, హరి కథలు, చెప్పిస్తూ ఆనంద పడేవారని అన్నారు. భరత నాట్యం అనేది ప్రాముఖ్యమైన నాట్యమని శోభా నాయుడు అనే ఆమెకు పద్మభూషణ్ అవార్డును కూడా పొందినారని గుర్తు చేశారు. సిఐటియు రాష్ట్ర నాయకులు కందరపు మురళి ఎఐటియుసి రాష్ట్ర నాయకులు పి.మురళి మాట్లాడుతూ నాట్యం వల్ల శారీరక మానసిక దారుఢ్యం తగ్గించు కోవడానికి, జబ్బులు రాకుండా, చదువులో మంచి ఏకాగ్రత పెరుగుతుందని చెప్పారు. కథక్, కూచిపూడి, భరత నాట్యం శిక్షణా ద్వారా మెదడు బాగా పనిచేస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ పిల్లల్లో మానసిక ఉల్లాసం, మంచి క్రమ శిక్షణా, పట్టుదల పెంచుకోవడానికి భరత నాట్యం శిక్షణా ద్వారా మీకందరికీ ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ శిక్షణా తరగతులు నెలరోజులు పాటు జరుగుతాయని తిరుపతి ప్రజలందరూ తమ పిల్లల్ని భాగం చేసి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భరత నాట్యం గురువు స్వప్న మంచి అనుభవం కలిగిన శిక్షకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు జె విశ్వనాథ్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు వందవాసి నాగరాజు, సీఐటీయూ నాయకులు ఎం. సుబ్రమణ్యం, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జింకా నాగరాజు, సహాయ కార్యదర్శి డప్పు సూరి , గురువు స్వప్న, నాయకులు కె పద్మనాభ రెడ్డి, పి క్రిష్ణ, డీ రామచంద్రయ్య, గోవింద స్వామి, విజయ పాల్గొన్నారు.

ఆక్రమణలకు గురవుతున్న తెలుగు గంగ కాలవలు

విశాలాంధ్ర - చిట్టమూరు :మండలంలోని పలుచోట్ల తెలుగు గంగ కాలవలు ఆక్రమణలకు గురై కొంతమంది రైతులకు నీటి పారుదల పోనీయకుండా ఈ కాలవలను పొలాలను తీర్చుకు నేస్తున్నారు. దీనివల్ల గ్రామాలలో వివాదాలు తలెత్తే అవసరం ఎంతైనా ఉంది. ఏకశిరి గ్రామపంచాయతీలో తెలుగు గంగ కాలువను ఒక బడా భూస్వామి చుట్టుపక్కల ఉన్న చెట్లను తొలగించి,కాలువకు అడ్డుగా వేసి,క్రింది పొలాలకు నీరు పోనీయకుండా ఆటంకాలు కల్పిస్తూ,కాలువకు అంచున ఉన్న కట్టను జెసిబి లతో చదును చేసుకుని పంట పొలాల్లో కలుపుకుంటున్న తెలుగు గంగ కాలవకు సంబంధించిన అధికారులు ఎవరు కన్నెత్తి చూడకపోవడంతో ఇలాంటి ఆక్రమణలను అడ్డుకోకపోవడంతో ఇంకా కొంతమంది ఉన్నటువంటి కాలువలను యధావిధిగా పొలాలలో చదును చేసుకుంటున్నారు.గతంలో ఈ కాలువ కింద పోయిన భూములకు గవర్నమెంట్ వారు నష్టపరిహారం చెల్లించి ఉన్నారు.అయినప్పటికీ ఆక్రమణలు జరుగుతున్న తీరును ఏ అధికారి అడ్డుకోకపోవడంతో లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి ఏర్పాటుచేసిన తెలుగు గంగ కాలువలు రోజురోజుకు ఆక్రమణలకు గురవుతున్నాయని,మండల తాసిల్దార్,తెలుగు గంగ శాఖ అధికారులు ఈ ఆక్రములను అరికట్టి రైతులకు తెలుగు గంగ నీరు వచ్చేలా చూడాలని పలువురు రైతులు అధికారులను కోరుకుంటున్నారు.

రెగ్యులర్ ప్రాతిపదికన పదోన్నతులు ఇవ్వాలి

విశాలాంధ్ర - తిరుపతి : హైస్కూల్ ప్లస్ లలో గాని మరేదైనా పదోన్నతి గాని రెగ్యులర్ ప్రాతిపదికన సీనియారిటీ ప్రకారం పదోన్నతులు ఇవ్వాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్ అన్నారు.గురువారం తిరుపతి నగరంలోని బైరాగిపట్టెడలో గల ఎస్టీయూ భవన్‌లో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఏ శాఖలో లేని విధంగా విద్యాశాఖలో పదోన్నతులు ఇవ్వకుండా విల్లింగ్ ల పేరుతో పారదర్శకంగా లేకుండా ఒక ఇంక్రిమెంట్ ఇస్తామనడం హేతుబద్ధం కాదన్నారు.ఇప్పటికే విల్లింగ్ పేరుతో 2500 రూపాయలతో పదోన్నతికి తూట్లు పొడిచారని, పనిచేసిన నెలలకు నేటికీ వారికి ఆ నగదు ఇవ్వకపోవడం వెనుక అటు సెకండరీ గ్రేడ్ టీచరా ,ఇటు స్కూల్ అసిస్టెంట్ టీచరా ఏదీ తేల్చుకోలేని పరిస్థితిలో ఉన్నారని, ఏ పదోన్నతికైనా రెగ్యులర్ ప్రాతిపదికన సీనియారిటీ జాబితా ప్రకారం ఉపాధ్యాయులు పదోన్నతితో క్యాడర్ మార్పు జరిగేలా ఉండాలన్నారు.త్వరలో ఇవ్వనున్న బదిలీలకు సంబంధించి అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో ఉత్తర్వులు విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ వాణి సంపాదకులు గాజుల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, యువశ్రీ మురళి, రాష్ట్ర కార్యదర్శులు కృష్ణారెడ్డి, రమేష్ బాబు, ఆర్థిక కార్యదర్శి మునికృష్ణ నాయుడు, మహిళా కన్వీనర్ రేణుకా దేవి, భాగ్యలక్ష్మి, రమాదేవి ఎస్టీయూ సీనియర్ నాయకులు ధనుంజయ నాయుడు, జగన్నాధం, కన్నయ్య, సుధాకర్, వాసు, రామాంజనేయులు, రమణారెడ్డి, వెంకటధర్మ , డివిజన్ కన్వీనర్లు వేణుగోపాల్, మురళి, వెంకటేశ్వర రెడ్డి, నాగరాజు, మునిశేఖర్, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు ఈకేవైసీ గడువు పెంచాలి

విశాలాంధ్ర-తొట్టంబేడు: పెన్షనర్లకు ఈకేవైసీ గడువు జూలై వరకు పెంచాలని ఏపీ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు గురువారం తొట్టంబేడు ఎస్టీవో ఈశ్వరయ్యను కలసి వినతిపత్రం సమర్పించారు. విశ్రాంత ఉద్యోగులకు పింఛను చెల్లించడానికి ఈకేవైసీ తప్పనిసరి చేయడం బాధాకరమన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన పింఛను చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఆలస్యంగా పింఛను చెల్లించడం వలన తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం శ్రీకాళహస్తి నేతలు బి. వెంకయ్య, సుబ్బారావు, జామ్మద్, జహీర్, సత్యనారాయణ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల విడుదల

విశాలాంధ్ర - పెళ్లకూరు: పెళ్ళకూరు మండలం తాల్వాయిపాడు గ్రామంలో గురువారం మధ్యాహ్నం సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనం పాంప్లెట్ విడుదల చేసినారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ ముకుంద మాట్లాడుతూ ఓజిలి మండలం పున్నె పల్లి గ్రామ అర్జున వాడకు చెందిన మైలారి వజ్రమ్మ ఆ గ్రామంలోని పాఠశాల నందు భోజన పథకం నిర్వహిస్తున్న వజ్రమ్మను భోజనం తయారు చేయు సమయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓ వజ్రమ్మ దగ్గర తెల్లకాగితంపై సంతకం చేయించుకుని, ఆమెను విధులు నుంచి తొలగించిన, ఓజీలు మండల ఎంఈఓ ను వెంటనే సస్పెండ్ చేయాలి ఆమెపై క్రిమినల్ కేసు పెట్టాలి వజ్రమ్మకు తిరిగి తన పనిని అప్పగించాలి లేనిపక్షంలో తిరుపతి జిల్లాలో ఉన్న అన్ని మండలాలలో మధ్యాహ్నం భోజన కార్మికులు, ప్రజలు తరలి వస్తారని త్వరలో చలో ఓజీలు కార్యక్రమాని చేపడతామని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన కార్మికులు సుగుణమ్మ, సుబ్బమ్మ, చంగమ్మ, సుమతి ,రమణమ్మ ,రత్నమ్మ మరి కొంతమంది సభ్యులు పాల్గొన్నారు.

నూతన డిఎస్పీకి ఘన సన్మానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నూతన డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన భీమారావుని ఎంజిఎం చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి, అభినందనలు తెలిపి, ఘనంగా సత్కరించారు. శ్రీకాళహస్తి డిఎస్పీగా భీమారావు బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు హెూటల్ ఎంజిఎం గ్రాండ్ నందు ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ కేంద్రమైన శ్రీకాళహస్తి తిరుపతి జిల్లాలోనే అభివృద్ధికి కేంద్రంగా మారిన సందర్భంలో శాంతిభద్రతలు పరిరక్షించడంలోనూ, రాబోవు రోజుల్లో డిఎస్పీ సేవలు గణనీయంగా అందరి మన్ననలు పొందే విధంగా ఉండాలని ప్రత్యేకంగా కోరారు. ఈ సందర్భంగా డిఎస్పి భీమారావు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పనిచేయడం పూర్వజన్మ సుకృతంగా తెలిపారు.

వైఎస్ ఆర్ కంటి వెలుగుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి :కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా రక్తహీనత కలిగిన వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పౌష్టిక ఆహారం తీసుకునేలా ఐ సి డి ఎస్, వైద్య శాఖ సమన్వయముతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి అన్నారు.గురువారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె .జవహర్ రెడ్డి వర్చువల్ విధానంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై, సచివాలయాల్లో అందిస్తున్న పౌర సేవలపై సమీక్ష నిర్వహించగా స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్, జేసి డి కె బాలాజీ పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పౌష్టికాహార లోపం గల వారి వివరాలు స్థానిక సచివాలయ హెల్త్ క్లినిక్ లో , అంగన్ వాడి కేంద్రాల్లో అందుబాటులో ఉండాలని అందుకు సంబంధించిన డేటా వైద్యశాఖ , ఐసిడిఎస్, స్కూల్ ఎడ్యుకేషన్ సమన్వయంతో ఖచ్చితమైన వివరాలు అందుబాటులో ఉండేలా చూడాలని, అవసరమైన పౌష్టికాహారాన్ని అందించి రక్తహీనత లోపాలను పూర్తిగా తగ్గించాల్సి ఉంటుందని సూచించారు. 0-5 వయసు కలిగిన చిన్నపిల్లల ఆధార్ నమోదు జరగాలని అన్నారు. ఆరోగ్యశ్రీలో వైద్య చికిత్సలు పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పేషంట్ల ఫీడ్ బ్యాక్ ఏఎన్ఎంలు సేకరించి తప్పనిసరి యాప్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. సంక్రమిత అసంక్రమిత సర్వేలు నిర్ధారించిన బి పి, సుగర్ వంటి వ్యాధులకు చికిత్సలతో పాటు మందులు అందించడం కోసం డేటాను హెల్త్ క్లినిక్ లకు పూర్తి స్థాయిలో అనుసంధానం చేయాల్సి ఉంటుందని సూచించారు. హైరిస్క్ గర్భవతులు బర్త్ ప్లానింగ్ మేరకు పి హెచ్ సి డాక్టర్ రవాణా సౌకర్యం కల్పించాలని అన్నారు.ఫ్యామిలీ డాక్టర్ పర్యటన కార్యక్రమం స్థానిక సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యులను చేసి వైద్య సేవలు గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు మరింత పటిష్టంగా అందేలా చూడాల్సి ఉంటుందని అన్నారు. వై ఎస్ ఆర్ కంటి వెలుగు పై కార్యక్రమం వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. సచివాలయాలలో పౌర సేవలు మరిన్ని అందించేలా చర్యలు చేపట్టాలని , గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరై జరుగుతున్న పనులు త్వరగా పూర్తి చేయాల్సి ఉంటుందని సూచించారు. జగనన్నకు చెబుదాం యాప్ లో నమోదు అయిన వినతుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు.పాఠశాలల ప్రారంభం నాటికి పూర్తి స్థాయిలో విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్లు వంటి వసతులు వుండాలని సూచించారు. గుర్తించిన బడి బయటి పిల్లల ను తప్పనిసరి పాఠశాలలో చేర్పిచేందుకు చర్యలు చేపట్టాలి, ఆర్ టి ఇ మేరకు ప్రవేట్ పాఠశాలల్లో ఈ ఏడాది ఒకటవ తరగతి లో అడ్మిషన్ కల్పించాలి అన్నారు. ఈ సమీక్షలో డి ఎల్ డి ఓ లు సుశీల దేవి, ఆదిశేష రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి అశోక్ కుమార్, ఎస్ సి వెల్ఫేర్ అధికారి చెన్నయ్య, డి ఎం హెచ్ ఓ శ్రీహరి, డి ఇ ఓ శేఖర్, సచివాలయం కోఆర్డనేటర్ జగదీష్, ఐ సి డి ఎస్ అధికారులు పాల్గొన్నారు.

వైయస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పత్రాల పంపిణీ త్వరితగతిన పూర్తి చేయాలి

సిసిఎల్ఏ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సాయిప్రసాద్

విశాలాంధ్ర - తిరుపతి : జిల్లాలో ఆయా గ్రామాలలో నిర్దేశించుకున్న గడువులోగా హద్దు రాళ్ల నాటే ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని సి.సి.ఎల్.ఏ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జి.సాయిప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్ లను ఆదేశించారు. గురువారం విజయవాడ సి.సి.ఎల్.ఏ. కార్యాలయం నుండి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సర్వే రాళ్ల నాటే ప్రక్రియ, భూ హక్కు పత్రాల పంపిణీ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కన్ఫెరెన్స్ నిర్వహించగా జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ డి. కె. బాలాజీ, డి. ఆర్. ఓ శ్రీనివాసరావు, జిల్లా సర్వే అధికారి జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సంధర్భంగా సి.సి.ఎల్.ఏ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లాల్లో మొదటి దశలో భాగంగా రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో సర్వేరాళ్ళు నాటే ప్రక్రియ, వైయస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పత్రాల పంపిణీ కార్యక్రమంకు సంబంధించిన పనులు పూర్తి చేయాలని తెలిపారు.వీడియో కన్ఫెరెన్స్ అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ సంబందిత అధికారులతో మాట్లాడుతూ.. జిల్లాలో మొదటి దశ లో రీ సర్వే పూర్తయిన గ్రామాలలో సర్వే రాళ్ళు నాటడం, ఖాతాలకు ఫోటో మ్యాపింగ్ తదితర ప్రక్రియలను వేగవంతం చేసి పూర్తిచేయాలని తెలిపారు. సర్వే రాళ్ళు నాటే ప్రక్రియలో సంబంధిత అధికారులు ప్రతిరోజు సమీక్షించి లక్ష్యం మేరకు పనులు పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. వైయస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పత్రాల పంపిణికి పనుల పై సంబంధిత అధికారులు దృష్టి పెట్టి పూర్తిచేయాలని అన్నారు.

ఫుట్ బాల్ టోర్నమెంట్ ప్రారంభించిన కిలివేటి సంజీవయ్య

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పట్టణ పరిధిలో స్థానిక జడ్పీ గ్రౌండ్ నందు గురువారం నాయుడుపేట ఫుట్బాల్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న సౌత్ ఇండియన్ స్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్ స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య చేతుల మీదగా ప్రారంభించారు. నాయుడుపేట మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు భావన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈటోర్నమెంట్ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసమే కాకుండా, శారీరిక దృఢత్వం ఏర్పడుతుందన్నారు.నాయుడుపేట పట్టణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా, సౌత్ ఇండియన్ స్థాయిలో ఫుట్బాల్ టోర్నమెంట్లో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఇక్కడకు వచ్చిన క్రీడాకారులందరూ. మంచి ప్రతిభను కనపరిచి. ప్రథమ బహుమతి సాధించే విధంగా ప్రయత్నించాలన్నారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని,వారితో సరదాగా కాసేపు ఫుట్బాల్ ఆడారు.ఈకార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ చైర్పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, నాయుడుపేట మండల అధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, కలికి మాధవరెడ్డి, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డి, ఎంపీపీ పురగౌండ ధనలక్ష్మి, తాసిల్దార్ మాగార్ల రాజేంద్ర, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాణం తీసిన ఈత సరదా

తెలుగు గంగ కాలవలో విద్యార్థి గల్లంతు

విశాలాంధ్ర - తొట్టంబేడు : తెలుగు గంగ కాలవలో పడి విద్యార్థి గల్లంతైన సంఘటన తొట్టంబేడు మండలంలోని పొయ్యి పంచాయితీ, గురుకుల పాలెం గ్రామంలో చోటు చేసుకున్నది .వివరాల్లోకి వెళితే... పెద్ద సింగమాల గ్రామానికి ఆనుకొని తెలుగు గంగ కాలువ ఉంది .ఆ కాలువ బ్రిడ్జి వద్దకు గురుకుల పాలెం గ్రామానికి చెందిన ఐదు మంది విద్యార్థులు సరదాగా ఈతకు వెళ్లారు. వారిలో రూపేష్15 కు ఈతరాదు మెట్లపై కూర్చొని ఆడుకుంటూ కాలుజారి ప్రమాదవశాత్తు కాలువలో పడి గల్లంతయ్యాడు. రూపేష్ స్నేహితులు గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో కాలువ వద్దకు వచ్చేసరికి రూపేష్ మునిగిపోయాడు. గురుకుల పాలెం గ్రామానికి చెందిన కట్ట శ్రీరాములు, సక్కమ్మలకు ఇద్దరు కూతుర్లు, ఒకే కుమారుడు, రూపేష్ పెద్ద కన్నలి హై స్కూల్లో 9వ తరగతి చదువుతున్నాడు. ఒకే కుమారుడు కావడంతో అల్లారు ముద్దుగా పెంచుకున్న ఒక్కగానీ ఒక్క కొడుకు ను తెలుపుగంగ బలి తీసుకున్నదని గుండెలు బాదుకుంటూ ఆ కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు గల్లంతైన రూపేష్ ను బయటకు తీయడానికి కాలవలో దిగి గాలిస్తూ వైసీపీ మండల అధ్యక్షులు వాసుదేవ నాయుడు ఉన్నతాధికారులతో మాట్లాడి కాలువలో వస్తున్న నీరును తగ్గించడానికి ప్రయత్నిస్తూ గల్లంతయిన రూపేష్ ను గాలిస్తున్నారు.

రాసప్ప కాలనీలో డ్రైనేజీ బాగుచేసి రోడ్డు వేయాలి

విశాలాంధ్ర- నగరి : నగరి మున్సిపాలిటీ పరిధిలోని 5 వార్డ్ లోని రాసప్పా కాలనీలో డ్రైనేజీ బాగుచేసి రోడ్డు వేయాలి. 4 వార్డులో ఉన్న బెరి వీధిలో నీటి సమస్య పరిష్కరించండి. సీపీఐ పార్టీ డిమాండ్. ఈరోజు సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో నగరి మున్సిపాలిటీ లోని సమస్యలు తీర్చాలని మున్సిపల్ అధికారులు కు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా సీపీఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండ య్య మాట్లాడుతూ ప్రజాసమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తేవడం మా బాధ్యత, అధికారులు సమస్యను పరిశీలించి పరిష్కరించాలని కోరుతున్నా ము, నగరి మున్సిపాల్టీలో ఉన్న 5 వార్డులో ఉన్న రాసప్ప కాలనీలో డ్రైనేజీ అస్తవయస్తమైంది, మురుగు నీరు నిలిచిపోవడం వల్ల దోమలు ఎక్కువ ఉనందున అక్కడ నివాసం ఉంటున వారు అనారోగ్యాలు గురి అవుతున్నారు కావున ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. వీధిలో రోడ్డు వేయాలని కోరారు.4 వార్డులో ఉన్న బెరీ వీధి నీటి సమస్య పరిష్కరించండి అని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం డీ ఈ మాట్లాడుతూ 4 వార్డులో నీటి సమస్య ను త్వరలో పరిష్కరించి నీటి సమస్య తీరుస్తామని, రస్పప్పా లోని డ్రైనేజీ సమస్యకు టెండర్లు పెట్టమని తోరాలో డ్రైనేజీ, రోడ్డు సమస్య తీరుస్తాము అని రెండు రోజులలో డ్రైనేజీ క్లీన్ చేస్తా మని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ నియజకవర్గ కార్యదర్శి కోదండ య్యపట్టణ కార్యదర్శి వేలన్ సిరొద్దిన్ శేఖర్ పాల్గొన్నారు

పిచ్చినాయుడుపల్లెలో సర్పంచ్ అరాచకాలు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం పిచ్చినాయుడుపల్లి అధికారి పార్టీ సర్పంచ్ అరాచకాలు మితిమీరి పోయాయని పంచాయతీ ప్రజలు ఆరోపించారు. సర్పంచ్ స్మశాన వాటిక కోసం ఏర్పాటు చేసిన బోరు నీటిని ప్రైవేట్ వెంచర్ కు దారి మళ్లించటంతో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రైవేట్ వెంచర్ కు నీటిని అమ్ముకోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈ మేరకు గ్రామస్థులు బుధవారం ఆందోళనకు దిగారు.

వెటర్నరీ విద్యార్థులకు వేసవి సెలవులు ప్రకటించాలి

విశాలాంధ్ర- తిరుపతి: స్థానిక శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ విద్యార్థులకు వేసవి సెలవులు ప్రకటించాలని వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పద్మనాభం రెడ్డి అధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమ అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిన్న మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల రాష్ట్రంలో ఉండే అన్ని విశ్వ విద్యాలయాలలో విద్యార్థులకు వేసవి ప్రకటించడం జరిగింది. అదేవిధంగా వెటర్నరీ యూనివర్సిటీ లో కూడా విద్యార్థులు వేసవి సెలవులు కావాలని అనేక మంది విద్యార్థులు దృష్టికి తీసుకురావడం జరిగిందని, విద్యార్థుల అభిప్రాయం మేరకు వేసవి సెలవులు10,15 రోజులు ప్రకటించ డానికి వైస్ ఛాన్సలర్ గారు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతపత్రాన్ని సమర్పించారు.వైస్ ఛాన్సలర్ గారు మాట్లాడుతూ 3 రోజుల్లోగా నిర్ణయం తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ వింగ్ కార్యదర్శి చంద్రనాయక్,క్యాంపస్ ఉపాధ్యక్షులు నవీన్, రంజిత్,యువ, రామస్వామి, పవన్,వీరంద్ర వెటర్నరి విద్యార్థులు తరుణ్,మధు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఏర్పాటు

విశాలాంధ్ర- ఓజిలి : మండలంలోని భట్లకనుపూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఎస్సీ కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానమును సూళ్లూరుపేట శాసనసభ్యులు టీటీడీ పాలక మండలి సభ్యులు కిలివేటి సంజీవయ్య సహకారంతో టీటీడీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు ఓజిలి మండలం ఎంపీపీ అరుణారెడ్డి తెలియజేశారు. నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం మహా కుంభాభిషేకం విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సూళ్లూరుపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు పాలకమండలి సభ్యులు సంజీవయ్య, గూడూరు మాజీ చైర్ పర్సన్ పోనక దేవసేనమ్మ, నాయుడుపేట ఎంపీపీ ధనలక్ష్మి ఓజిలి మండల నాయకులు మధు రెడ్డి, బాబు రెడ్డి దామోదర్ రాజు, ఖాదర్ బాషా పలు నాయకులు కార్యకర్తలు భక్తులు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అంతకు మునుపు గురువారం ఉదయం జరిగిన మహా కుంభాభిషేకం విగ్రహ ప్రతిష్ట లో ఎంపీపీ అరుణారెడ్డి దంపతులకు వెంకటరెడ్డి తదితరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ఏర్పాటుకు అరుణారెడ్డి ఎంతో కృషి చేశారని వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఎస్సీ కాలనీవాసులు తెలియజేశారు.

అన్నమయ్య బహుముఖ ప్రజ్ఞాశాలి : మధుసూదన్

విశాలాంధ్ర -తిరుపతి: సంగీత, సాహిత్య, మాండలిక, భక్తి రంగాల్లో అపారమైన జ్ఞానం ఉన్న శ్రీ అన్నమయ్య బహుముఖ ప్రజ్ఞాశాలి అని హైదరాబాద్ కు చెందిన ప్రముఖ పాత్రికేయులు మధుసూదన్ అన్నారు. శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 615వ జయంతి ఉత్సవాల్లో భాగంగా తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో జరుగుతున్న సాహితీ సదస్సులు గురువారం ఆరవ రోజుకు చేరుకున్నాయి.ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన శ్రీ మధుసూదన్ అన్నమయ్య - బహుముఖ ప్రజ్ఞ అనే అంశంపై ఉపన్యసించారు. అన్నమయ్య కీర్తనల్లో వేదం, ఉపనిషత్తులు, శాస్త్రం , మంత్రం, వ్యవసాయం, వాడుక భాషలోని సామెతలు, పలుకుబడులను ఉపయోగించి పామరులకు సైతం అర్థమయ్యేలా రచనలు చేశారని కొనియాడారు. జానపద బాణీలో రాసిన జోల పాటలు, చందమామ పాటలు ఎంతో ప్రాచుర్యం పొందాయని తెలిపారు. 500 ఏళ్ల క్రితం నాటి అన్నమయ్య సాహిత్యంలో నాటి వైభవాన్ని, సామాజిక జీవనాన్ని అద్భుతంగా వర్ణించారని ఆయన తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన ఆచార్య వెంకట రామకృష్ణ శాస్త్రి అన్నమయ్య - వ్యాకరణ ప్రయోగాలు అనే అంశంపై ఉపన్యసించారు . అన్నమయ్య తన సంకీర్తనల్లో ఆనాటి వ్యవహారిక భాషను అందించారన్నారు. ఆయన సంకీర్తనల్లో సందులు, సమాసాలు, వ్యాకరణం ఉన్నాయన్నారు. అన్నమయ్య ప్రాచీన సాహిత్య భాషను పరిశోధకులు పరిశీలించాలని కోరారు. తరువాత విజయవాడకు చెందిన డాక్టర్ శ్యామలానంద ప్రసాద్ అన్నమయ్య - మాండలికాలు అనే అంశంపై మాట్లాడారు. సాయంత్రం 6 గంటల నుండి తిరుపతికి చెందిన అన్నపూర్ణ బృందం గాత్ర సంగీతం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు నెల్లూరుకు చెందిన దుర్గాప్రసాద్ బృందం హరికథ పారాయణం చేయనున్నారు.

ముక్కంటికి వెండి ఉరువులు వితరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి శ్రీకాళహస్తికి చెందిన తీగల కోటేశ్వరరావు కుమారుడు తీగల హేమంత్ కుమార్ గురువారం రూ. 1.78లక్షల విలువ చేసే వెండి చెంబు, వెండి శంఖం వితరణ చేశారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం స్వామి అమ్మవార్ల శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈకార్యక్రమంలో తీగల భాను, వేలూరు రమేష్, చైర్మన్ పీఏ పసుపులేటి కామేశ్వరరావు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ఆలయ స్థల వివాదం పరిష్కరించిన నేదురుమల్లి

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెంకటగిరి లోని వారి నివాసంలో వెంకటగిరి 7వవార్డు లోని కోళ్ల ఫారంకు చెందిన ప్రజలు కలిసి రామమందిరం దేవాలయంను నిర్మించడానికి స్థలం దగ్గర వచ్చిన వివాదంను గురించి వినతి పత్రం అందించారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ అందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం రామ్ కుమార్ రెడ్డి గూడూరు కిరణ్ కుమార్ గూడూరు సూర్యనారాయణ రెడ్డి , వెంకటగిరి మండల పద్మావతి మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య సమావేశం ఏర్పాటు చేసి వివాదం గురించి చర్చించి పరిష్కారం చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

రేషన్ ఇప్పించండి

విశాలాంధ్ర - చంద్రగిరి: రేషన్ ఇప్పించండి మహాప్రభూ అంటూ చంద్రగిరి మండలం నరశింగాపురం ఎస్టీ కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలలుగా రేషన్ ఇవ్వడం లేదని పేదలమైన తాము కూటికి నరకయాతన పడున్నామన్నారు. రెండు కిలోమీటర్ల ప్రయాణిస్తే కానీ రేషన్ దొరకటం లేదంటున్నారు. గ్రామానికి దూరంగా ఉన్న కాలనీలోని 60 కుటుంబాలకు అన్నీ సమస్యలుగా వున్నాయని ఆరోపించారు. కనీసం స్మశాన వాటిక లేకపోవడంతో వాగులు, వంకలలో అంత్యక్రియలు చేయాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. వీధి లైట్లు కూడా లేవని గ్రామస్తులు వాపోతున్నారు.

తుమ్మలగుంటలో ముగిసిన గంగమ్మ జాతర - గంగమ్మ ఊరేగింపులో ఎమ్మెల్యే చెవిరెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలో గత మూడు రోజులుగా జరిగిన గంగమ్మ జాతర బుధవారం ముగిసింది. గ్రామంలోని నడివీధిలో నెలకొల్పిన గంగమ్మ ప్రతిమకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారిని చేతులపై గ్రామంలో ఊరేగింపుగా తీసుకు వెళ్లి గ్రామం నీటిలో నిమజ్జనం చేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు అమ్మవారి ప్రతిమను మోస్తుండగా గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి మహిళలు కర్పూర హారతులు పట్టి అక్షితలు వేస్తూ గంగమ్మను ఊరు దాటించారు. గంగమ్మ ప్రతిమ నిమజ్జనంతో జాతర ముగిసింది.

కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ

విశాలాంధ్ర- తిరుపతి: తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి గురువారం ఢిల్లీలో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖా మంత్రి భగవంత్ ఖుబాతో భేటీ అయ్యారు. ఈ బేటీలో తిరుపతి పార్లమెంట్ పరిధి నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేయనున్న క్రిబ్‌కో బయో ఇథనాల్ కర్మాగారం వీలయి నంత త్వరలో పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని చెప్పారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని త్వరలో పనులు ప్రారంభించేలా చేస్తామని చెప్పారని తిరుపతి ఎంపీ గురుమూర్తి తెలియజేశారు.

మద్దు వెంకటమ్మ కర్మక్రియలలో పాల్గొన్న మండల వైసీపీ నాయకులు



విశాలాంధ్ర - వాకాడు: మండల పరిధిలోని మూలపడవ పంచాయతీ సర్పంచ్ మద్దుకిషోర్ తల్లి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో గురువారం ఆమె కర్మ క్రియలను రాజ్యలక్ష్మి పురం లో నిర్వహించారు.ఈ కర్మ క్రియలలో వాకాడు మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు సందర్భంగా వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు భక్తవత్సల రెడ్డి మాట్లాడుతూ మద్దు వెంకటమ్మ ఈ చుట్టుపక్కల గ్రామాలలోని అందరితో సఖ్యతగా మెలిగేవారని ఆమె మంచితనంతో వారి కుమారుడు మద్దు కిషోర్ సర్పంచిగా ప్రజల ఆధార అభిమానాలు పొంది సర్పంచిగా ఎన్నికయ్యారని ఎప్పుడు కూడా తల్లిదండ్రులు చేసిన మంచితనం వారి బిడ్డలకు కలిసి వస్తుంది అనడానికి వెంకటమ్మ నిదర్శనమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి,బూదనం వెంకటరత్నం,కల్లూరు భాస్కర్ రెడ్డి,మల్లాపు నాగరాజు,వాకాటి సంపత్ కుమార్, బిజెపి నాయకులు కళావల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.